TS 24 0026809

ARK MEDIA SUBSCRIBE

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 266 | శనివారం, అక్టోబర్ 16, 2026 | పేజీలు : 04 | వెల రూ. 2.00/

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

## తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ.. సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ

**సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు**

**జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన**

**ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి**

**అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్**

**తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం**

**హైదరాబాద్, నేటి ప్రభాత దర్శిని**

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల



తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

## ఎల్ నినో ను ఎదుర్కొనేందుకు ప్రజలు, రైతులు సహకరించాలి







**నేటి ప్రభాతదర్శిని సిద్దిపేట అక్టోబర్ 16 :**

గతంలో ప్రధాని మోది పిలుపుతో ఏకమై కరోనాను ఎదుర్కొన్నట్లే ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి. పిలుపుతో ఎల్ నినో ను ఎదుర్కునేందుకు ప్రజలు, రైతులు సహకరించాలి... రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మరియు కనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక, భూంపల్లి-అక్బర్పేట్, మీర్దొడ్డి రాయపోలు, దౌలతాబాద్, తోగుట మండలాలకు చెందిన 2111 మంది 2దీఎఖ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు, 179 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 1 కోటి 79 లక్ష 20 వేల రూపాయలకు విలువైన చెక్కులను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనులశాఖ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరాం సంగీత, సిద్ధిపేట ఆర్డిఓ సదానందం, 2 దీఎఖ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కామెంట్ దుబ్బాక నియోజకవర్గం లోని టు బిహెచ్కె ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి ఈరోజు పట్టాలు ఇస్తున్నాము. రాష్ట్రంలో పక్కా ఇండ్లు లేకుండా ఎవరు గుడిసెలలో నివసించరాదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మా ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో ఇప్పటికే 12 వేల ఇండ్లు ఇచ్చాము. మరో 3000 కేవలం సిద్దిపేట జిల్లాలో ఇస్తున్నాము. త్వరలోనే 2అఃఆ జూష్ఘుంవ లబ్ధిదారుల ఎంపిక పూర్తి అవుతుంది. 414 కోట్లకు జిల్లాలో మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచిత రవాణా చేశారు. ముందుగా చెప్పినట్లుగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి పేద ప్రజలకు లబ్ధి చేకూరుస్తుంది. గృహజ్యోతి, సన్నబియ్యం, గృహలక్ష్మి పథకాలతో లబ్ధించే కురుస్తుంది. ఎన్నో ఏళ్లకు ఎదురు చూసిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసాము. త్వరలో నూతన ఆసరా పింఛన్ ఇవ్వనున్నాము. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో చేయని విధంగా మా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం 23 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేసాము. ప్రధానమంత్రి మోదీ పిలుపుతో కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రభుత్వ సూచనలను పాటించి ఆ విపత్తు నుంచి బయటపడ్డాము. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుతో ఎల్ నినో ను ఎదుర్కొనేందుకు రైతులు, ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలి. మన ఒక్క రాష్ట్రంలోనే కాదు. వివిధ దేశాలతో పాటు దేశవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉంది. ఎల్ నినో ప్రభావంతో వచ్చే జూన్ వరకు వర్షం రాదు. సాగునీరు లేదు కాబట్టి ప్రభుత్వ అధికారుల సూచనలను పాటించాలి. వరి వేయవద్దు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం ఎల్ నీనోను ఎదుర్కొనేందుకు సబ్ కమిటీని వేసింది. రిజర్వాయర్ లలో ఉన్న నీటిని జాగ్రత్తగా త్రాగునీటి అవుసరాల కోసం వాడుకోవాలి. గత సంవత్సరం ఈ సమయానికి రాష్ట్రంలో 15000 మెగావాట్ల విద్యుత్ వినియోగం ఉండగా ఈసారి వర్షాభావ పరిస్థితులతో ఇప్పుడు 20000 మెగావాట్ల వినియోగం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల బోర్లు ఉన్నాయి. 9:30 గంటలు విద్యుత్ సరఫరా చేస్తాము. దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కామెంట్స్:- 2దీఎఖ లను పూర్తి చేసి గతంలో పంపిణీ చేశాము. పెండింగ్ లో ఉన్నా 2 బిహెచ్ కె ఇండ్లకు ఈ రోజు పూర్తి స్థాయిలో ఇస్తున్నాము. ఇతర జిల్లాల వాళ్లు అనర్హులు ఇండ్లలో ఉన్నారు. వారిని తొలగించి స్థానిక లబ్దిదారులకు అందించాలి. దుబ్బాక నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్నా ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చెయ్యాలి. ఎల్ నేనో ప్రభావంతో వర్షాభావంతో నీళ్ళు లేక రైతులు బాధలో ఉన్నారు. పంటలు చివరి స్థాయిలో ఉన్నాయి. నీళ్లు వదలాలి. విద్యుత్ కూడా సరిపోయే స్థాయిలో ఇవ్వాలి. జిల్లా కలెక్టర్ కే. హైమావతి కామెంట్స్ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, కొత్తరేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్, మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం తదితర అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది. వాటిని లబ్ధిదారులు సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ప్రభుత్వం దుబ్బాకలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభం ప్రారంభించనుంది. త్వరలో విద్యార్థుల ప్రభుత్వ స్కూళ్లలో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభంకానున్నది. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీచేయనైనది.

## బాన్సువాడ పట్టణంలో స్వీట్ షాపులు, బేకరీలపై ప్రత్యేక తనిఖీలు

**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి**

భారతీయ స్వీట్లు మరియు బేకరీ ఉత్పత్తులపై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా, ఈరోజు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ +. విక్రమ్ బాన్సువాడ పట్టణంలోని పలు స్వీట్ షాపులు మరియు బేకరీలలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పలు ఆహార వ్యాపార సంస్థలు ఖీూూా× రిజిస్ట్రేషన్ / లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. అలాగే పలు పరిశుభ్రత లోపాలు కూడా గుర్తించబడ్డాయి. తనిఖీలలో అనుమానాస్పదంగా ఉన్న ఆహార నమూనాలను అక్కడికక్కడే సేకరించి విశ్లేషణ నిమిత్తం ల్యాబొరేటరీకి పంపడం జరిగింది. పరిశుభ్రత పాటించని మరియు ఖీూూా× లైసెన్స్ / రిజిస్ట్రేషన్ లేని ఆహార వ్యాపార నిర్వాహకులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ప్రజలు పరిశుభ్రత పాటించే దుకాణాల నుండి మాత్రమే ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసే ముందు లేబుల్స్ ను సరిగ్గా చదివి తెలుసుకోవాలని సూచించడమైనది.

## పేదలకు మెరుగైన సేవలు అందించడంలో రెడ్‌క్రాస్ సొసైటీ ముందుండాలి

**జిల్లాలో రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు త్వరలో స్థలం కేటాయింపు: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి.**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడి హోదాలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ... ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మానవతా సేవలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని పేదలు మరియు ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రత్యేక రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం తరపున వీలైనంత త్వరగా స్థలం కేటాయిస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే అత్యవసర సమయాల్లో రోగులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ పిలుపునకు స్పందించిన జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ నూతన చైర్మన్ ఎం. సంజీవరెడ్డి రక్తనిధి కేంద్రం నిర్మాణ పనుల నిమిత్తం రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు.

**నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం:**

రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గంలో చైర్మన్‌గా ఎం. సంజీవరెడ్డి, వైస్ చైర్మన్‌గా గోనేకర్ దస్థిరాం, కోశాధికారిగా గడ్డం రమేష్ రెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యునిగా ముసుకు జైపాల్ రెడ్డి ప్రమాణం చేశారు. వీటితో పాటు కార్యవర్గ సభ్యులుగా దత్తాద్రి, గోవర్ధన్, శ్రీధర్, కృష్ణ, కుసుమ శ్రీకాంత్, సదాశివరెడ్డి, నాగరాజుగౌడ్, వెంకట్ రెడ్డి, బాలచంద్రం, కిరణ్, మరవెని రాజన్నలు ప్రమాణ స్వీకారం చేయగా... మొత్తంగా 15 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై.ఎన్. గిరి, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ డాక్టర్ శశికుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటి, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు అధికారిక ధ్రువీకరణ పత్రాలు అందజేసి, శాలువాలు మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

## ఈత చెట్టు పై నుండి జారిపడి గున్నాల ఎల్లయ్య గౌడు మృతి

**పదిర గ్రామంలో విషాదం**

**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి ) ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 16 :**



ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన గున్నాల ఎల్లయ్య గౌడ్ (60 ) అనే గీతా కార్మికుడు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఈత చెట్టు పై నుండి జారిపొడి శుక్రవారం మరణించాడు. గున్నాల ఎల్లయ్య గౌడు ప్రతి రోజులాగా ఈత చెట్టు పైకి ఎక్కి కళ్ళు గీస్తుండగా శుక్రవారం ప్రమాదవశత్తు జారీ కిందపడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా అతన్ని వెంటనే తోటి గీతా కార్మికులు సిరిసిల్ల జిల్లా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనను డాక్టర్లు పరీక్షించి మరణించినట్లు ధృవీకరించారు. అతనికి భార్య మాధవి ఉంది ఆమే తల కు న్యూరో ఆపరేషన్తో గత ఆరు నెలల నుంచి బాధపడుతూ తల్లిగారి ఇంటి వద్దే ఉంటుంది. ఇద్దరు కూతుళ్లు ఉన్నారు వివాహమైంది. పదిర గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఈ విషయాన్ని ఎల్లారెడ్డిపేట సీఐ ఓ వెంకటేష్ కు ఎస్ఐ రమేష్ గౌడు కు ఎక్సైజ్ సీఐ రేండ్ల విజయేందర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. శనివారం మధ్యాహ్నం లోగా పోస్టుమార్టం నిర్వహించి అనంతరం స్థానిక స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆయన అమృతదేహన్ని అతని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు చూసి బోరున విలపించారు దీంతో పదిర గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

# 80 ఫీట్ల రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**నేటి ప్రభాత దర్శిని రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -16**

వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆర్ అండ్ బీ, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అధికారులు, మున్సిపల్, ఎన్ పీడీసీఎల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, తదితర నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని ఆదేశించారు.80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా విద్యుత్ టవర్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసేందుకు కార్మికుల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.టెలీ కాన్ఫరెన్స్ లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఆలయ ఈఈ రాజేష్, ఎన్ పీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లాటరీ పద్ధతిన బార్ కేటాయింపు







**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత**

**నేటి ప్రభాత దర్శిని ఆసిఫాబాద్ అక్టోబర్ 16**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి నూతన బార్ అండ్ రెస్టారెంట్ మంజూరు కాగా, ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, మొత్తం 207 దరఖాస్తులు వచ్చాయని దరఖాస్తులు చేసుకున్న వారి సమక్షంలో లక్కీ లాటరీ పద్ధతిన బార్ ను కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఆబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి తో కలిసి ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన నూతన బార్ ను లక్కీ లాటరీ పద్ధతిలో కేటాయింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి నూతన బార్ అండ్ రెస్టారెంట్ మంజూరు కాగా, ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, మొత్తం 207 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న వారి సమక్షంలో లక్కీ లాటరీ పద్ధతిన 102 నెంబరు గల మల్లు గారి రమేష్ గౌడ్ ను లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. బార్ నిర్వహణలో ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటిస్తూ, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆబ్కారీ మధ్య నిషేధశాఖ అధికారి లక్ష్మీ నాయక్, సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఎక్సైజ్ దాడులు..

**గొల్లపల్లి గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా..**



**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 16 :**

ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి, బొప్పాపూర్, గుండారం, తిమ్మాపూర్, పోతిరెడ్డిపల్లి, హరిదాసునగర్, అగ్రహారం గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న ఐఎంఎఫ్ఎల్ (×వీఖీ) మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో అక్రమంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం విక్రయిస్తున్న రెండు కేసులను గుర్తించి, ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. వారి వద్ద నుంచి 180 ఎంఎల్ పరిమాణం గల మొత్తం 38 ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ విజయేందర్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు సీఐ పేర్కొన్నారు. మండలంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు అధికారులు తనిఖీలు చేపట్టారు.

# స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు..

**యువతికి తీవ్ర గాయాలు**

**మద్యం మత్తులో అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికుల ఆరోపణ..**



**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి) ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 16 :**

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ బైపాస్ రోడ్డులోని మూలమలుపు వద్ద స్కూటీని వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో ఓ యువతి తీవ్రంగా గాయపడింది.శుక్రవారం జరిగిన ఈ ఘటనలో గర్జనపల్లి గ్రామానికి చెందిన యువతి సిరిసిల్లలో బోరు మోటారు మరమ్మతు చేయించుకుని వెంకటాపూర్ బైపాస్ రోడ్డు మీదుగా తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.వెంకటాపూర్ మూలమలుపు వద్దకు చేరుకోగానే నారాయణపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నడుపుతున్న కారు వెనుక నుంచి వేగంగా వచ్చి స్కూటీని ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో యువతికి తలకు తీవ్ర గాయమైంది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు కారు నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నాడని ఆరోపిస్తూ అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గాయపడిన యువతిని ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసినప్పటికీ అది అందుబాటులోకి రాలేదని సమాచారం. దీంతో అక్కడే ఉన్న ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ దేవరాజు స్పందించి, ఓ బీజేపీ నాయకుడి వాహనంలో యువతిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.




# పాతబస్తీలో అర్ధరాత్రి'ఆపరేషన్ కవచ్' నిర్వహించిన పోలీసులు.



**నేటి ప్రభాత దర్శిని! హైదరాబాద్, చంద్రాయన గుట్ట!**

పాతబస్తీ చార్మినార్ జోన్,రాజేంద్రనగర్ జోన్ పరిధి లోని పలు పోలీస్ స్టేషన్ ల పరిధిలో రాత్రి ఒంటిగంట నుండి మూడు గంటల వరకు'ఆపరేషన్ కవచ్' నిర్వహించారు. ఈ ఆపరేషన్ కవచ్ ను నగర పోలీస్ కమిషనర్ ,విసి, సజ్జనర్. క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ , విసి, సజ్జనర్ మాట్లాడుతూ: 100కు పైగా బృందాలు, 3000 మంది పైగా పోలీస్ సిబ్బందితో ఆపరేషన్ కవచ్ నిర్వహించామన్నారు. ఈ ఆపరేషన్ కవచ్ లో అనుమానాస్పద వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులు, అలాగే అనుమానాస్పద బ్యాగులు,మరియు సాధారణ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశామన్నారు. అలాగే ప్రజలు అందించిన మంచి సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. మరియు ఏదైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే ప్రజలు 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిపి ట్రాఫిక్ ,రాజేంద్రనగర్ జోన్ డీసీపీ, సత్యనారాయణ, చార్మినార్ జోన్, డిసిపి, కారే కిరణ్ ప్రభాకర్. లో పాటు వివిధ పోలీస్ స్టేషన్ ల ఇన్ స్పెక్టర్ లతో పాటు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాటుకు స్తంభాలను వేయించిన అంజిరెడ్డి



**నేటి ప్రభాత దర్శిని, అక్టోబర్ 16( ముస్తాబాద్- ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాటు వద్దకు విద్యుత్ స్తంభాలను వేయించి ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెంగని శ్రీనివాస్ , ఉప సర్పంచ్ పల్లె ఆనంద్ , వార్డు మెంబర్ సడిమేల మల్లేశం వార్డు మెంబర్ స్వప్న, కార్యదర్శి రాజు, కారోబార్ రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుంకుమ అర్చనలు. భక్తులకు అన్నదానం



**నేటి ప్రభాత దర్శిని,అక్టోబర్ 16(ముస్తాబాద్-ప్రతినిధి) :**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధానంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ అర్చనలు చేశారు. ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం నిర్వాహకులు వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సయ్య, నాయకులు నర్సింహారెడ్డి, నర్సింహులు, దేవత మూర్తిని సందర్శించారు. అనంతరం సర్పంచ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అన్నదాత దోమల రాజేందర్, పద్మశాలి సంఘం నాయకులు గౌడ కృష్ణారి, దొంత బాలరాజు, గౌడ మల్లేశం, గూడూరి భరత్, బిట్ల దేవానందం, తడుక ప్రభాకర్, బండారి శ్రీకాంత్, రాజు, ఆమంచి సత్యనారాయణ, వంశీ, అరుణ్, మహేష్, మహేష్ కన్నా, సహదేవ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

TS 24 0026809
నేటి ప్రభాతదర్శిని
www.netiprabhatadarshini.in 94932 72754



# భూముల రీసర్వే కు సహకరించాలి



**ఏటి ప్రభాత దర్శిని, అక్టోబర్ 16 ముస్తాబాద్ (ప్రతినిధి) :**

భూముల రీసర్వే కార్యక్రమంలో భాగంగా రెండో గ్రామంగా ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము మొర్రాపూర్ లో శుక్రవారం తాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఫారుక్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి, రైతులకు అవగాహనా కల్పించారు. దీనిపై రైతులకు ప్రజలకు ఎలాంటి అపోహ అవసరం లేదని, సందేహాలు ఉంటే సంప్రదించాలని పేర్కొన్నారు. తొలుత గ్రామానికి సరిహద్దులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూములు, రైతు భూములను రిసర్వే చేనున్నట్లు తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రైతులతోపాటు సర్పంచ్ రాజనాయక్ పాల్గొన్నారు.

# వరి పంటలో కంకి నల్లి నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి





### రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సంపత్ ఓదెల

**నేటి ప్రభాతదర్శిని ?పెద్దపల్లి, 2026,అక్టోబర్ 16:**

వరి పంటలో కంకి నల్లి (పానికల్ మైట్ / షీత్ మైట్) ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున పెద్దపల్లి జిల్లా రైతులు అప్రమత్తంగా ఉండి, తొలిదశలోనే నివారణ చర్యలు చేపట్టాలని రైతు విజ్ఞాన కేంద్రం (ు=ఎఖ) శాస్త్రవేత్త, సమన్వయకర్త , ఎల్‌నినో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సంపత్ ఓదెల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి పంటలో కంకి నల్లి ఆశించినప్పుడు ఆకుల మధ్య ఈనెలపై, ఆకు తొడుగులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయని, తీవ్రత పెరిగినప్పుడు కంకులు సరిగా అభివృద్ధి చెందకపోవడం, గింజలు పొల్లుగా మారడం, నల్లగా కావడం వంటి లక్షణాలు కనిపించి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన వివరించారు. రైతులు పంటను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు.

**గమనించాల్సిన లక్షణాలు:**

ఆకుల మధ్య ఈనెలపై గోధుమ రంగు లేదా నెక్రోటిక్ మచ్చలు కనిపించడం, ?ఆకు తొడుగులపై గోధుమ రంగు గాయాలు ఏర్పడటం. కంకి బయటకు వచ్చే దశలో ఉధృతి అధికమైతే గింజలు సరిగా నిండకపోవడం,?కొన్ని గింజలు రంగు మారి, పొల్లుగా లేదా నల్లగా మారడం.

**నివారణ మరియు యాజమాన్య చర్యలు**

గరిష్ఠ పిలకల దశ నుంచి అంకుర కంకి, కంకి బయటకు వచ్చే దశ వరకు పొలాన్ని క్రమం తప్పకుండా పరిశీలించాలి. పొలంలో కలుపు మొక్కలను, పంట కోత అనంతరం మిగిలిన అవశేషాలను పరిశుభ్రంగా తొలగించాలి. నత్రజని ఎరువులను పరిమితికి మించకుండా, సిఫార్సు చేసిన మోతాదులో సమతుల్యంగా వాడాలి. పురుగు ఉధృతి ఆధారంగా సస్యరక్షణ మందులను మాత్రమే పిచికారీ చేయాలి.

**రసాయన యాజమాన్యం:**

వరి పానికల్ మైట్ నివారణకు క్రింది మందులను సూచించడమైనది: స్పైరోమెసిఫెన్ (ాజూఱతీశీఎవంఱటవఅ): 1 మి.లీ. లీటరు నీటికి. డైకోఫాల్ (ణఱఅఎశీటశీశ్రీ): 5 మి.లీ. లీటరు నీటికి. మందుల ఎంపికలో పంట దశ, అనుమతించబడిన మోతాదులను గమనించాలి. రెండు మందులను కలిపి పిచికారీ చేయకూడదు. రైతులు స్వయంగా మోతాదులను పెంచకుండా, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులు (ూజూ) వ్యవసాయ శాస్త్రవేత్తలను సంప్రదించి సలహాలు పాటించాలని డాక్టర్ సంపత్ ఓదెల కోరారు.



# పార్టీలకు అతీతంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది: మునిగెల రాజు

### గోపాల్రావుపల్లెలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు





**నేటి ప్రభాతదర్శిని తంగళ్లపల్లి అక్టోబర్ 16 :**

పార్టీలకు అతీతంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిగెల రాజు అన్నారు. తంగళ్లపల్లి మండలం గోపాల్రావుపల్లె గ్రామంలో స్థానిక సర్పంచ్‌తో కలిసి ఆయన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిగెల రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన వసతులు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో గ్రామంలోని ప్రధాన కూడళ్లలో వెలుతురు అందుబాటులోకి వస్తుందని, రాత్రివేళ ప్రజలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు భద్రతకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుండు ప్రేమ్, సదానందం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రశాంత్, ఏఎంసీ డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కటకం రాజు, మిరాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల తిరుపతి, కొండవేని రవి, సునీల్ రెడ్డి, ప్రేమ్, శ్రీధర్, తిరుపతి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నికైన దండు శ్రీనివాస్ పాండవుల నగేష్ ఘనంగా సన్మానం



**(నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఆక్టోబర్ 16 :**

ఎల్లారెడ్డిపేట మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బొప్పాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నికైన దండు శ్రీనివాస్ గారిని పాండవుల నగేష్ గారిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య గారు గౌరవ అధ్యక్షులు జెల్ల సత్తయ్య గారు ఉపాధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య కార్యదర్శి కనకట్ల తిరుపతి గారు కోశాధికారి బత్తిని శ్రీనివాస్ గారు రైటర్ గడ్డి స్కైలాబ్ ముఖ్య సలహాదారులు బోయిని మహాదేవ్ సలహాదారులు పిట్ల బాబు గుండ్ల రాజయ్య కంకణాల శేఖర్ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య గారు మాట్లాడుతూ మా ముదిరాజులను గుర్తించి డైరెక్టర్ గా పదవులు ఇచ్చి మమ్ములను గౌరవించిన ప్రభుత్వ పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మేము జనాభాలో అధికంగా ఉండి రాజకీయంలో వెనుకబడి ఉన్నాము కాబట్టి రాజకీయ రంగాల్లో ముదిరాజులకు ప్రధానంగా మమ్మల్ని గుర్తించి మాకు ఇలాగే వివిధ పోస్టులలో సేవ చేసే భాగ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు

# బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు లక్కీడ్రా

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో పారదర్శకంగా లక్కీడ్రా ప్రక్రియ

**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు సంబంధించి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. నూతన బార్ కేటాయింపునకు మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. లక్కీ డ్రా ద్వారా ఎల్లారెడ్డికి చెందిన అతినారపు భైరవ స్వామి విజేతగా నిలిచినట్లు పేర్కొన్నారు. లక్కీ డ్రాలో టోకెన్ నంబర్ 1కు బార్ కేటాయింపు లభించినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు.




# ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలు

**నేటి ప్రభాత దర్శిని సిద్దిపేట జిల్లా అక్టోబర్ 16**

ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్ ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అందమైన పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ సంప్రదాయాల ప్రకారం అమ్మవారిని ఆరాధిస్తారని, భక్తిశ్రద్ధలతో పూజించే వారిని భగవంతుడు తప్పక అనుగ్రహిస్తాడని పేర్కొన్నారు.అమ్మవారి శక్తిని స్మరిస్తూ 'శ్రీ మాత్రే నమః' అని భక్తితో ప్రార్థించినా అమ్మవారు అనుగ్రహిస్తారని తెలిపారు. చండీ హోమం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించినా వీలైనంతవరకు పాల్గొనాలని సూచించారు. ధర్మాన్ని కాపాడేందుకు, దుష్టశక్తులను సంహరించేందుకు దేవతలు వివిధ రూపాల్లో అవతరిస్తారని వివరించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతి ఒక్కరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. అమ్మవారు ప్రకృతిలో, ప్రాణశక్తిలో, క్షమాగుణంలో, మర్యాదలో, శరీర కాంతిలో, ఐశ్వర్యంలో వివిధ రూపాల్లో కొలువై ఉంటారని పేర్కొన్నారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని నిష్ఠతో, భక్తిశ్రద్ధలతో పూజించాలని పిలుపునిచ్చారు. అనంతరం అమ్మవారి స్తోత్రాలను పఠించారు. బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దిన శాఖలకు బహుమతులు ప్రదానం చేశారు. రెవెన్యూ శాఖకు మొదటి బహుమతి, డీఆర్‌డీఓకు రెండో బహుమతి, పట్టుపరిశ్రమల శాఖకు మూడో బహుమతి అందజేశారు. ఉద్యానవన శాఖ, టీఎన్జీఓలకు కన్సొలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. బాలసదనం నుంచి బతుకమ్మలను తయారు చేసి తీసుకువచ్చిన చిన్నారులను జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఆర్‌ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# లాటరీ పద్ధతిన బార్ కేటాయింపు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**





**నేటి ప్రభాతదర్శిని కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ అక్టోబర్ 16 :**

లాటరీ పద్ధతిన బార్ ను కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఆబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి తో కలిసి ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన నూతన బార్ ను లక్కీ లాటరీ పద్ధతిలో కేటాయింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి నూతన బార్ అండ్ రెస్టారెంట్ మంజూరు కాగా, ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, మొత్తం 207 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న వారి సమక్షంలో లక్కీ లాటరీ పద్ధతిన 102 నెంబరు గల మల్లు గారి రమేష్ గౌడ్ ను లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. బార్ నిర్వహణలో ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటిస్తూ, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆబ్కారీ మధ్య నిషేధశాఖ అధికారి లక్ష్మీ నాయక్, సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఈ నెల 21 వ తేదీ నుంచి జీపీలు, మున్సిపాల్టీల్లో కార్యక్రమాలు**

**పోస్టర్ల ఆవిష్కరణ**



**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -16**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం (ఇఖీూ) ఆదేశాల మేరకు 21.10.2026 నుంచి 31.12.2026 వరకు జిల్లాలోని గ్రామపంచాయతీలు, అన్ని మున్సిపాల్టీల పరిధిలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ మోసాల నుంచి రక్షణపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం (ఇఖీూ) ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజీవ్ కుమార్ తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (ౌవీజీజీదీ), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (ౌమీదీ), అటల్ పెన్షన్ యోజన (ూూ),అత్యంత వెనుకబడిన గిరిజన కుటుంబాల (ౌఖ+) ల పై జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు అలాగే మున్సిపాలిటీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నూతన బ్యాంక్ ఖాతాలు తెరవడంపై షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పీ ఎం జే డీ వై, ఇతర సేవింగ్ ఖాతాలకు రీ కే వై సీ చేయించడం, పెండింగ్ లో ఉన్న చోట సీ కే వై సీ చేయించడం, సేవింగ్ ఖాతాలు, లాకర్ల వంటి వాటిలో నామిని తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆర్థిక పథకాలు, డిజిటల్ మోసాల నుంచి ప్రజలు అవగాహన కల్పించాలని సూచించారు.

# ఖమ్మం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి





**విశాలమైన ఆర్థిక వ్యవస్థ, మెరుగైన ఆదాయం, సుసంపన్నమైన భవిష్యత్ దిశగా ఖమ్మం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**2028 నాటికి తలసరి ఆదాయం రూ. 5 లక్షలు, 2033 నాటికి రూ.10 లక్షలకు పెంచే లక్ష్యంతో కార్యాచరణ**

**ప్రతి శాఖకు నిర్దిష్ట లక్ష్యాలు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలి**

**పర్యాటకం, రవాణా, తయారీ, లాజిస్టిక్స్, ఆహార శుద్ధి రంగాల అభివృద్ధికి ప్రణాళికలు**

**ప్రతి రంగానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, వచ్చే గురువారం కార్యాచరణ ప్రణాళికలపై ప్రజెంటేషన్ ఇవ్వాలి**

**నేటి ప్రభాత దర్శిని ఖమ్మం, అక్టోబర్- 16:**

విశాలమైన ఆర్థిక వ్యవస్థ, మెరుగైన ఆదాయం, సుసంపన్నమైన భవిష్యత్ దిశగా ఖమ్మం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ 2033-34 నాటికి విశాలమైన ఆర్థిక వ్యవస్థ, మెరుగైన ఆదాయం, పేదరిక నిర్మూలన, సుసంపన్నమైన భవిష్యత్ దిశగా ఖమ్మం అభివృద్ధి తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై జిల్లా అధికారులతో, కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన విజన్ 2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని అన్నారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగంగా ప్రతి జిల్లాకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రణాళికల రూపకల్పనలో భాగంగా గతంలో ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఒక ఉన్నతాధికారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని, సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీకి పైలట్ జిల్లాగా ఖమ్మంను ఎంపిక చేసిందని పేర్కొన్నారు.

**జిల్లా ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు:**

2047 విజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రతి శాఖ తమ పరిధిలోని గణాంకాలు, వనరులు, ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించి అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రంగంలో జిల్లాకు ఉన్న బలాలు, బలహీనతలు, అవకాశాలను గుర్తించి, వాటికి అనుగుణంగా నిర్దిష్ట లక్ష్యాలను నిర్ణయించుకోవాలని అన్నారు. విస్తృత దృక్పథంతో దశలవారీ ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ప్రస్తుతం జిల్లాలో సుమారు 14.3 లక్షల జనాభా, 5 లక్షల కుటుంబాలు ఉన్నాయని, జిల్లాలో ఏటా సుమారు రూ.52 వేల కోట్ల ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో జిల్లా వాటా 2.9 శాతంగా ఉందని, తలసరి ఆదాయం సుమారు రూ.3.3 లక్షలుగా ఉందని పేర్కొన్నారు.2028 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5 లక్షలకు, 2033 నాటికి రూ.10 లక్షలకు పెంచే లక్ష్యంతో శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. 2033-34 నాటికి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా ప్రకటించే స్థాయికి తీసుకెళ్లేందుకు సమన్వయంతో పని చేయాలని అన్నారు.

**వ్యవసాయ అనుబంధ రంగాల ఆదాయం పెంచాలి:**

జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి పని చేస్తున్నారని, ఈ రంగాల నుంచి జిల్లాకు వస్తున్న ఆర్థిక వాటా ఇంకా మెరుగు పరిచేందుకు వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెంచడంతో పాటు రైతులు పండించే పంటలకు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వరి సాగు విధానాల్లో అవసరమైన మార్పులు, సాగునీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా చర్యలు, వ్యవసాయానికి అనుబంధంగా ఆదాయాన్ని పెంచే అవకాశాలను గుర్తించాలని అన్నారు. రైతులకు మెరుగైన ఆదాయం అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు.మహిళా సంఘాలు, మౌళిక వసతుల అభివృద్ధికి లక్ష్యాలు ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ సూచించారు. సెర్ప్ శాఖ పరిధిలో జిల్లాలో మహిళలను స్వయం సహాయక సంఘాల్లో భాగస్వాములను చేయడం, వారిలో సగం మందిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపొందించడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఉదాహరణగా తెలిపారు. సాగునీటి శాఖ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందించడం, జాతీయ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమల వల్ల కలిగే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై శాఖల వారీగా లక్ష్యాలు రూపొందించాలని అన్నారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.లాజిస్టిక్స్ హబ్‌గా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని, రవాణా, వాణిజ్య రంగాల్లో పెరుగుతున్న కార్యకలాపాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల అభివృద్ధికి ఉన్న అవకాశాలను కూడా ప్రణాళికలో చేర్చాలని పేర్కొన్నారు. వాణిజ్యం, రవాణా రంగాల్లో వృద్ధి పెరుగుతున్న నేపథ్యంలో ఆ ధోరణిని మరింత బలోపేతం చేయాలని, తయారీ రంగంలో తగ్గుతున్న వృద్ధిని మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను సాధించేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లక్ష్యాలను నిర్దేశించుకోవడమే కాకుండా వాటి సాధనకు అవసరమైన వనరులు, చేపట్టాల్సిన పనులు, అమలు చేయాల్సిన విధానం, నిర్దిష్ట కాలపరిమితులను స్పష్టంగా పేర్కొనాలని అన్నారు. జిల్లా అభివృద్ధిలో అన్ని రంగాల సమతుల్య వృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి రంగానికి సంబంధించి అవసరమైన గణాంకాలను సేకరించి విశ్లేషణ ఆధారంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

**వచ్చే గురువారం ప్రణాళికలపై ప్రజెంటేషన్:**

జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన కోసం 8 నుంచి 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి బృందానికి సంబంధిత రంగాలను కేటాయించి, అవసరమైన కార్యాలయ సహకారంతో సమగ్ర గణాంకాలు సేకరించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.వచ్చే గురువారం ప్రతి బృందానికి ఒక గంట సమయం కేటాయించి, తమ రంగానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, అభివృద్ధి అవకాశాలు, నిర్దేశించుకున్న లక్ష్యాలు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలను ప్రజెంటేషన్ రూపంలో వివరించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి మండల కేంద్రం లో డాక్టర్. రెడ్డీస్ ఆధ్వర్యంలో దివ్యంగులకు స్వయం ఉపాధి పై శిక్షణ.






**కామారెడ్డి /రామారెడ్డి. నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి అక్టోబర్ 16.26.**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రం లో డాక్టర్. రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ దివ్యంగులకు స్వయం ఉపాధి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టేరిటోరియల్. మేనేజర్ రవి ప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గురించి పూర్తి గా అవగాహన కల్పించి నారు వ్యాపారం ఎలా చేయాలి. ఆర్థిక లిఅక్షరాస్యత ఎలా పాటించాలి ఆర్థిక క్రమం శిక్షణ పటించాలి. మీకు ఏ వృత్తి లో నైపుణ్యం ఉన్న ము అనగా రెడ్డీస్ ఫౌండేషన్ ముందు ఉంటది అన్నారు. ముందు మీరు మిమ్మల్ని నమ్మలి గట్టిగ నమ్మాలి అని తెలిపారు లిఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులు రామారెడ్డి ఏ పి ఏం. పద్మావతి హాజరై అయి తనుకు దివ్యంగులకు తాను ఉమ్మడి నిజామాబాదు జిల్లా లో నేను ఎల్లప్పుడూ దివ్యంగుల గురించి ఆలోచన చేసే దాన్ని నా పది సంవత్సరల అనుభవం ను వారితో పంచుకున్న ను సదరం క్యాంపు విషయం లో ఎలాంటి ఇబ్బందిగా ఉన్న నా ద్రుష్టి తీసుకొని వస్తే సమస్య ను పరిష్కారం చేస్తాను అను సభ ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో దివ్యంగులకు సబ్సిడీ రూపంలో కొన్ని వస్తువులకు బ్యాంకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల దివ్యంగులు పాల్గొన్నారు మీ నైపుణ్యం తెలపండి ఆర్థిక సహాయం మేము చేస్తాం దిగులు పడ కండి కామారెడ్డి క్లస్టర్. ప్రశాంత్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు